స్టాక్‌మార్కెట్ పతనంలో అనుసరించాల్సిన వ్యూహాలు & టెక్నిక్‌లు

# స్టాక్ మార్కెట్ ఆటుపోటులను ఎదుర్కోవడం ఎలా?



డా॥ కె. కిరణ్ కుమార్

# విషయ సూచిక


నాంది 6

## మొదటి భాగం

1. అసలు మార్కెట్‌లో ప్రవేశించేముందే అది చక్కటి తరుణమా, కదో పరిశీలించండి 10

2. పెట్టుబడి పెట్టాలనుకున్న డబ్బుని ఒకేసారి కాకుండా ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతిలో షేర్లలో పెట్టుబడి పెట్టండి 12

3. దీర్ఘకాలిక ప్రాతిపదికన షేర్లను కొనండి. 14

4. అత్యాశ ఉండకూడదు. 16

5. మీ పక్కవాడు, మిత్రుడు లేక బంధువు చెప్పే షేర్ల పెరుగుదల గొప్పలు పట్టించుకోకండి. 18

6. బుల్ మార్కెట్‌లో షేర్లను ఖచ్చితంగా అమ్మాలి 20

7. ఫండమెంటల్‌గా పటిష్ఠంగ ఉన్న షేర్లనే కొనాలి. 22

8. అధిర పి.ఇ. నిష్పత్తులు గల షేర్లకై వెంపర్లాడకండి 24

9. షేర్లు దొరకవన్న ఆదుర్దా వద్దు 26

10. ఒక షేరును తక్కువ ధరలోకొనే అవకాశంపోయిందని నిస్పృహతో వేరే షేర్లను అధికరేటులో కొనకండి 28

11. ఉహాగానాలు, చెప్పుడు మాటల ఆధారంగా వుంటే హాట్‌టిప్స్ జోలికి వెళ్ళకండి 29

## రెండవ భాగం


| | | |
|---|---|---|
| 1. | తక్కువత ధరలో మీ షేర్లు అమ్మవద్దు | 32 |
| 2. | మార్కెట్ క్రాష్‌కి ఆ షేర్ ఆపరేటర్ ఎగిరిపోయాడో లేదో చూడాలి | 35 |
| 3. | మార్కెట్ క్రాష్ పొరబాటున కూడా 'ఎ' గ్రూపు షేర్లను అమ్మి ఇతర గ్రూపు షేర్లను కొనండి | 36 |
| 4. | డివిడెండ్  ఎక్కువగా ఇచ్చే కంపెనీల్లో ఇన్వెస్ట్ చేయండి | 36 |
| 5. | పతనంలో సైతం పడిపోకుండా ఉండే షేర్లలో పెట్టుబడి పెట్టండి | 40 |
| 6. | స్వల్పకాల షేర్లకు స్టాప్‌లాస్‌ని ఖచ్చితంగా ఉంచుకోవాలి | 41 |
| 7. | మార్కెట్ పతనాన్ని ఎదుర్కోవటానికి తక్కువ బీటా షేర్లను ఎన్నుకోండి | 42 |
| 8. | మార్కెట్ తగ్గుతుంటే ఫ్యూచర్ & ఆప్షన్స్ మార్జిన్ ట్రేడింగ్‌లో పాల్గొనకండి. | 44 |
| 9. | మ్యూచువల్ ఫండ్స్‌లో షేర్లను ఇన్వెస్ట్ చేయండి. | 46 |
| 10. | మార్కెట్ క్రాష్‌కు చక్కటి షేర్లను హస్తగతం చేసుకోవడానికి చేతిలో నగదును రెడిగా ఉంచుకోండి | 49 |
| 11. | పెన్నీ షేర్లు, లిక్విడిటీలేని షేర్లజోలికి వెళ్ళకండి | 51 |


❀ ❀ ❀

# 1 అసలు మార్కెట్‌లో ప్రవేశించే ముందే అది చక్కటి తరుణమో, కాదో పరిశీలించండి

స్టాక్ మార్కెట్‌లో అడుగు పెట్టేముందు అసలు సెన్సెస్ ఎంత ఉంది, గత కాలం నుండి మార్కెట్ ఇప్పటివరకూ ఎంత పెరిగింది, షేర్ వాల్యూషన్‌లు ఎంత వున్నాయి. పి.ఇ. నిష్పత్తులు ఏ పరిధిలో వున్నాయి లాంటి విషయాలను మదింపు చేయండి. ఎందుకంటే అధిక సెన్సెస్ మార్కెట్‌లో– పి.ఇ. నిష్పత్తులు షేర్ వాల్యూషన్ ఎక్కువగా ఉన్నప్పుడు మార్కెట్‌లో అడుగుపెడితే మీకు లభించే ప్రయోజనం స్వల్పమే.

కేవలం సెన్సెస్ ఆధారంగానే కాకుండా మార్కెట్ స్థితిగతులు ప్రస్తుతం ఎలా వున్నాయో పరిశీలించాలి. ఉదాహరణకు ప్రస్తుతం అమెరికాలో అమెరికా ఎన్నికలు జరిగి ట్రంప్ అధ్యక్షుడయ్యాడు. దాని ప్రభావం అన్ని దేశాలమీద పడుతుంది. అంతేకాక అదే సమయంలో ప్రధాని మోడి – వెయ్యి, ఐదొందల రూపాయల నోట్లు రద్దు చేశారు. అంతేకాక దాని ప్రభావం మనదేశం మీదపడి రియల్ ఎస్టేట్ తదితర రంగాలు దెబ్బతింటాయి. అలా నిరాశపూర్వక పరిస్థితులు ఉన్నప్పుడు కొద్దికాలం వేచి ఉండాలి. ప్రస్తుత కాలం పెట్టుబడులకు సరైన తరుణం కాదని గమనించాలి.

మార్కెట్‌లో మీరు ప్రవేశించకపోయినా ఫర్వాలేదు. మీ డబ్బు మీ దగ్గరే ఉంటుంది. అంతే కాని అధిక విలువ గల షేర్లని ఏదొక ధరలో కొనాలన్న తాపాత్రయం వద్దు. షేర్లనేవి కూరగాయలు, బియ్యం లాంటి నిత్యావసర వస్తువులు కావు కదా! అవి లేకపోతే చచ్చిపోవడానికి. షేర్లు అనేవి కేవలం కాగితపు కట్టలు. వాటి ధరల్లోని తేడాలు మనకు లభిస్తాయి. ఇవాళ మనదనుకున్న లాభం రేపు ఇంకొకరిది. రేపు అతడిదనుకున్న లాభాలు మరొకరిది. అలాంటప్పుడు మార్కెట్ వేడిగా, అత్యధికంగా ఉన్నప్పుడు మనం ఉరుకులు, పరుగులు పెడితే కొనాల్సిన అవసరం ఏమిటి ?

# 2 పెట్టుబడి పెట్టాలనుకున్న డబ్బుని ఒకేసారి కాకుండా ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతిలో షేర్లలో పెట్టుబడి

మీరు మొత్తం యాభైవేలు స్టాక్‌మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేయాలనుకున్నారు. కాని ఇండెక్స్ ఇంకా ఎంత పెరుగుతుందో లేదా తగ్గుతుందో తెలియదు. అదిగో అలాంటి సమయంలో మీరు చేయాల్సింది మీ యాభైవేలుని ఐదు భాగాలుగా విభజించి, ముందు ఓ పదివేలు, నెల తర్వాత ఓ పదివేలు.... ఇలా ఇన్‌స్టాల్‌మెంట్ ప్రాతిపదికన కొనండి. అప్పుడు మార్కెట్ రిస్క్ నుండి మీరు బయటపడతారు.

సరిగ్గా ఇదే పద్ధతినే మ్యూచువల్ ఫండ్స్ పాటిస్తాయి. క్రమబద్ధమైన ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (Systamatic Investiment Plan) క్రింద పై ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతిని వారు పాటిస్తారు. అందువల్ల మార్కెట్‌లో సంభవించే రిస్క్ తగ్గిపోతుంది. ఉదాహరణకు మీరు ఇండెక్స్ 20,000 ఉన్నప్పుడు రూ॥ 10,000 షేర్లు కొన్నారు. ఇండెక్స్ 19,000కు వచ్చింది. మీరు రూ. 10,000 లు పెట్టి మళ్ళీ షేర్లు కొన్నారు. అలా ఇండెక్స్ పెరిగినప్పుడల్లా లేదా తగ్గినప్పుడల్లా షేర్లు కొంటూనే ఉన్నారు. ఉన్నట్లుండి మార్కెట్ క్రాష్ అయి 16,000 పాయింట్లకు వచ్చింది. చాలామంది ఇన్వెస్టర్లు 21,000 పాయింట్లు వున్నప్పుడు కొన్నవారు బేర్‌మన్నారు. కాని మీకు మటుకు అంతగా నష్టం రాదు. ఎందుకంటే మీ రూ. 50,000 షేర్లన్నీ లెక్కవేస్తే మీరు ఇండెక్స్ 17,500 దగ్గర సరాసరి ధరలో కొన్నట్లుగా లెక్కతేలింది. మీకు ఆ ధరల్లో అంతగా నష్టంలేదు. మార్కెట్ తిరిగి ఓ 1,500 పాయింట్లు పెరిగితే మీకు లాభం వస్తుంది. మిగతా వారికి లాభంలేదు, నష్టంలేదు. ఇలా క్రమబద్ధంగా ఇన్వెస్ట్‌మెంట్ చేస్తూపోతే మార్కెట్ పతనంలో మనకు రిస్క్ బాగా తగ్గిపోతుంది.

ఈ టెక్నిక్‌ని అనుసరించడం వల్ల మరో ప్రయోజనం కూడా ఉంది. మార్కెట్ పడిపోయి భయానక పరిస్థితులలో ఉన్నప్పుడు అందరి దగ్గర క్యాష్ అయిపోతుంది.

# 1 తక్కువ ధరలో మీ షేర్లు అమ్మవద్దు

ప్రపంచంలో కొంతమంది రివర్స్‌గేర్‌లో ట్రేడింగ్ చేసేవారు కాచుక్కూర్చుంటారు. వీరి పనల్లా ఉదయం మార్కెట్ బాగున్నప్పుడు షార్ట్ కొడతారు. ఆ తర్వాత సాయంకాలం అయ్యేసరికి మార్కెట్ బలహీనమై ఇన్వెస్టర్లు నీరసంగా ఏదొక ధరకు షేర్లను అమ్మేసే వాటిని ఆ తక్కువ ధరలో హస్తగతం చేసుకుంటారు. అలా ఇన్వెస్టర్ల నీరసాన్ని, నిస్పృహని క్యాష్ చేసుకుంటారు. అంతేకాకుండా వీరు ఫ్యూచర్‌లో అత్యధిక ధర వద్ద షార్ట్ కొడతారు. మార్కెట్ క్రాష్ అయినపుడు వాటిని తక్కువ ధరలో కవర్ చేసుకుంటారు. నిజానికి షార్ట్ కొట్టడం తప్పేం కాదు. కాని సామాన్య ఇన్వెస్టర్ల బలహీనతలతో ఆడుకోవడం వీరి పని.

అలాంటి రివర్స్‌గేర్‌లాంటి వారికి మనం చిక్కకూడదు. అందుకోసం మనం మార్కెట్ బలహీనమై నీరసంగా ఉన్న షేర్లు అమ్మకూడదు. నిజానికి ఆ సమయంలో ఇన్వెస్ట్‌మెంట్ కోసం మరిన్ని షేర్లు కొనాలి.

"విన్నారా! ఇక భారతీయ స్టాక్‌మార్కెట్ పని అయిపోయిందట. ఇంకా ఇండెక్స్ రూ. 20,000 లు పాయింట్లకు వస్తుంది" అని ఒకరు.

'వామ్మో! కొంప మునిగిపోతోంది. ముంబైలో యాభై మంది బ్రోకర్లు ఆత్మహత్య చేసుకున్నారట. ఇంకేముంది, మార్కెట్‌లో చెల్లింపుల సంక్షోభం వచ్చి ఇండెక్స్ కేవలం 15000 పాయింట్ల దగ్గరకు వస్తుంది".

'అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను తీసేస్తున్నారట. మన వాళ్ళు పెట్టే, బెడా సర్దుకుని ఇండియాకు వచ్చేస్తున్నారట'.

ఇలా మార్కెట్‌లో పుకార్లమీద పుట్టకొస్తూనే ఉంటాయి. అవి మనలో భయాన్ని పుట్టించి వెంటనే షేర్లను అమ్మేయడానికి పురికొల్పుతాయి.

# 2 మార్కెట్ క్రాష్‌కి ఆ షేర్ ఆపరేటర్ ఎగిరిపోయాడో, లేదో చూడాలి

మార్కెట్‌లో ఆటుపోటులు సహజం. అయితే మార్కెట్ 'క్రాష్' జరిగితే ఆపరేటర్‌కి భారీ వర్షం చేకూరుతుంది. ఎంతో కష్టపడి ఒక స్క్రిప్‌ని రూ.**80** నుండి రూ. **150** దాకా తీసుకెళ్ళిన తర్వాత మార్కెట్ క్రాష్ దెబ్బకు ఆ స్క్రిప్ కుప్పకూలిపోతుంది. దాంతో అధిక ధరలో ఆ స్క్రిప్‌లు కొనుగోలు చేసిన ఆపరేటర్ దివాళా దీసే అవకాశం ఉంది.

అయితే మార్కెట్ క్రాష్ ముగిసి తిరిగి మార్కెట్ కోలుకున్నాక ఏ స్క్రిప్ కొనాలో అన్న ఆలోచన వస్తుంది. అసలు ఫలానా స్క్రిప్‌కి ఆపరేటర్ ఉన్నాడా, ఉంటే ఆ క్రాష్ దెబ్బకు తట్టుకోగలిగాడా, లేదా అన్నది తెలుసుకోవాలి.

దీనికి చక్కటి ఉదాహరణ. Neyyali Lighnate. ఈ స్క్రిప్ రూ. **80** నుండి మెరుపువేగంతో రూ.**270** దాకా పెరిగిపోయింది. మార్కెట్ క్రాష్‌కి ఈ స్క్రిప్ తిరిగి రూ. **165** దాకా Bounce Back అయింది. దాంతో ఈ స్క్రిప్‌లో ఆపరేటర్ ఉన్నాడని అర్థమవుతుంది.

నిజానికి కొన్ని స్క్రిప్‌లలో ఆపరేటర్లు ఎగిరిపోయారు. ఆ స్క్రిప్‌లు మనం కొంటే ఇంకా తగ్గిపోతాయి. ఒకటి, అర మిగిలి కొనవూపిరిలో ఉన్న ఆపరేటర్ ఆ స్క్రిప్‌ని అమ్మేసుకొని పారిపోతాడు. దాంతో ఆ స్క్రిప్ ఇంకా కుప్పకూలిపోతుంది.

ప్రస్తుతం మార్కెట్‌లో ఆటుపోటులు ఎక్కువ ఉన్న సందర్భాలలో ఆపరేటర్ పట్టు వున్న స్క్రిప్‌ని పెట్టుకోవాలి. లేకపోతే తిరిగి చేతులు కాలే ప్రమాదం సుమా!

కాబట్టి ఒక్క స్క్రిప్ట్‌లో ఆపరేటర్ సజీవంగా ఉన్నాడా, లేదా అనేది ఆ స్ప్రిక్ ధరల తేడాలు, ఆ స్క్రిప్ లావాదేవీలు, ఆ స్క్రిప్ కదిలే విధానాన్ని బట్టి తెలుస్తోంది. మార్కెట్‌లో ఈ పాయింట్‌ని జాగ్రత్తగా అవగతం చేసుకొని మార్కెట్‌లో అడుగడుగున వారికి విజయం తథ్యం.

❀ ❀ ❀

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Stock+Market+Atupotulanu+Yedurkovadam+Yela**

* * *